ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గత కొన్నేళ్లుగా భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య సంబంధాలు కొత్త శిఖరాలను చేరుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. విద్యాసంస్థలు పాఠ్యాంశాలే కాక ప్రజాస్వామిక విలువలను కూడా బోధించాలని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

3. న్యూఢిల్లీలో భవనం కూలిపోయిన ఘటనలో మృతులు సంఖ్య 6కు చేరింది.

4. సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ టైటిల్ గెలుచుకున్నారు.

------------------------------

**PM - SWAMINARAYAN PARIS**

గత కొన్నేళ్లుగా భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య సంబంధాలు కొత్త శిఖరాలను చేరుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ తో కలిసి, ఇరు దేశాలు ఒక ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మిస్తున్నాయని అన్నారు. ఫ్రాన్స్ లోని పారిస్ లో స్వామినారాయణ హిందూ మందిర ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి దృశ్యమాధ్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సాంకేతికత, ఏఐ, రక్షణ రంగాల నుండి అంతరిక్షం, వాతావరణ చర్యల వరకు ఇరు దేశాలు కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఇరు దేశాలు ఈ ఏడాదిని 'భారత్-ఫ్రాన్స్

ఆవిష్కరణల సంవత్సరం'గా కూడా జరుపుకుంటున్నాయని ప్రధానమంత్రి అన్నారు. ఫ్రాన్స్ లో భారత సైనికుల త్యాగాలకు చరిత్ర సాక్ష్యంగా నిలుస్తుందని, ఆ చరిత్ర సామూహిక స్మృతిలో, హృదయాలలో నిరంతరం నిలిచి ఉందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందలపై రోమైన్ రోలాండ్ రచనలు ఇరు సమాజాలను మరింత దగ్గర చేశాయని ప్రధానమంత్రి అన్నారు.

**BYTE-NARENDRA MODI**

**NSD**

**-----------------------**

**VP-GOLDEN JUBILEE**

విద్యాసంస్థలు పాఠ్యాంశాలే కాక ప్రజాస్వామిక విలువలను కూడా బోధించాలని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. నిన్న గౌహతిలోని గీతానగర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ, దేశ పురోగతికి నాణ్యమైన విద్య, పరిశోధనలు నైతిక ప్రవర్తన ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉమ్మడి సమాజంలో ఉన్నత విద్యలో పెరుగుతున్న మహిళల విజయాలను ప్రస్తావిస్తూ, దీనిని ఒక స్వాగతించదగిన పరిణామంగా నారి శక్తికి ప్రతీకగా అభివర్ణించారు. మహిళలకు సరైన విద్యను, అవకాశాలను అందించడం ద్వారా వారు స్వయంశక్తితో నిలదొక్కుకోగలరని, అదే నిజమైన సాధికారత అని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బ తీస్తాయని, కుటుంబం సహాయంతో యువత వాటికి దూరంగా ఉంటూ, ఉజ్వలమైన భవిష్యత్తు కోసం కృషి చేయాలని రాధాకృష్ణన్ చెప్పారు.

**S/B – CP RADHAKRISHNAN**

**NSD**

**-----------------------**

**RAJNATH-SRI LANKA VISIT**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రేపటి నుండి ఈనెల 10 వరకు శ్రీలంకలో అధికారికంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీలంక నాయకత్వంతో ఆయన సంప్రదింపులు జరుపుతారని, కొలంబోలోని ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తారని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే రక్షణ శాఖ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు చెందిన సీనియర్

అధికారులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందానికి ఆయన నాయకత్వం వహిస్తారు. శ్రీలంక పర్యటన బలమైన సముద్ర రక్షణ భాగస్వామ్యంతో సహా పరస్పర ప్రయోజనకరమైన రంగాలలో సాంప్రదాయకంగా బలమైన స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరుస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

----------------------

**VP**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రేపు మణిపూర్ రాజధాని ఇంఫాల్ లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా సి.పి. రాధాకృష్ణన్ మోయిరాంగ్, నంబోల్ లో ఉన్న ఐఎన్ఏ మ్యూజియం, జపనీస్ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శిస్తారు. అనంతరం ఉపరాష్ట్రపతి సైనిక్ స్కూల్ ఇంఫాల్ ను సందర్శిస్తారు.

**NSD**

----------------------

**HARYANA VULTURES AWARENESS DAY**

అంతర్జాతీయ రాబందుల అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ నిన్న హర్యానాలోని పంచకులలో ఒక జాతీయ కార్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రభుత్వ విధానం ఏ ఒక్క నిర్దిష్ట జాతికి పరిమితం కాకుండా, సమగ్ర, జీవావరణ వ్యవస్థ-ఆధారిత నమూనాపై ఆధారపడి ఉందని అన్నారు. భారత్ వివిధ రాబందు జాతుల పరిరక్షణకై చురుకుగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబందుల కోసం సురక్షిత ప్రాంతాలను ఏర్పాటు చేసి, అడవిలో ఈ జాతుల పరిరక్షణకు సహాయపడే సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేయాలని భూపేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

**NSD**

----------------------

**DELHI BUILDING COLLAPSE**

న్యూఢిల్లీలోని సత్య నికేతన్ ప్రాంతంలో భవనం కూలిపోయిన ఘటనపై మెజిస్ట్రేట్ విచారణ జరపాలని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. భవన యజమానిపై FIR నమోదు చేయాలని ఆదేశించారు. ఘటనా స్థలం పరిశీలన, ప్రాథమిక అంచనాల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. ఈ ఘోర ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది.

ఇదిలా ఉండగా, నిన్న రాత్రి ఘటనా స్థలంలో మరో మృతదేహం లభ్యం కావడంతో మృతుల సంఖ్య 6 కు చేరుకుంది. ఘటనా స్థలంలో గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. NDRF, అగ్నిమాపక బృందం, ఢిల్లీ పోలీసులు, ఇతర సంస్థల బృందాలు శిథిలాలను తొలగిస్తున్నాయి.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీ ముఖ్యమంత్రి, ఢిల్లీ పోలీస్ కమిషనర్, NDRF డైరెక్టర్ జనరల్ తో మాట్లాడి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. గాయపడిన వారికి అవసరమైన అన్ని వైద్య సహకారాలు అందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు.

మరో వైపు ఢిల్లీ మేయర్ ప్రవేశ్ వాహి మాట్లాడుతూ... నాలుగు అంతకంటే ఎక్కువ అంతస్తులు ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే మూసివేస్తామని తెలిపారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారిని తక్షణమే తొలగిస్తామని పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**ISRO CLARIFICATION**

ఇస్రోను ప్రైవేటీకరించడానికి, దాని పాత్రను తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం, తప్పుడు సమాచారంపై భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ స్పష్టతనిచ్చింది. ఇస్రోను ప్రైవేటీకరించడం లేదని, తమ ప్రాముఖ్యతను కూడా తగ్గించబోమని ఇస్రో సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొంది. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ముఖ్య ఉద్దేశ్యం పరిశ్రమలు తమ సాంకేతికతలు, సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుంటున్న సందర్భంలో, భారత అంతరిక్ష కార్యక్రమం తదుపరి తరంపై ఇస్రో మరింత బలంగా దృష్టి పెట్టేలా చేయడమేనని తెలిపింది.

**NSD**

-----------------------

**IRAN - HORMUZ**

రాబోయే రోజుల్లో హోర్ముజ్ జలసంధి వెలుపల ఒక కొత్త నిర్బంధిత మండలాన్ని ప్రకటించనున్నట్లు ఇరాన్ భద్రతా అధికారి ప్రకటించారు. తమతో సమన్వయం లేకుండా ఆ ప్రాంతంలోకి ప్రవేశించే ఏ నౌకనైనా ఇరాన్ ఆంక్షల జాబితాలో చేర్చనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మేజర్ జనరల్ మొహ్సెన్ రెజాయీ మాట్లాడుతూ... ఈ నిర్బంధిత ప్రాంతం అమెరికా నౌకాదళం దిగ్బంధన రేఖ నుండి ప్రారంభమై పర్షియన్ గల్ఫ్ లోని కొన్ని భాగాల వరకు విస్తరిస్తుందని తెలిపారు. ఇరువైపుల నుండి జలసంధి వైపు కదిలి ఈ ప్రాంతంలోకి ప్రవేశించే నౌకలు ఆంక్షలను ఎదుర్కొంటాయని ఇరాన్ ప్రభుత్వ మీడియా నివేదించింది.

**NSD**

-----------------------

**BADMINTON - CHINA MASTERS**

షెన్‌జెన్‌లో జరిగిన చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో భారత జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి పురుషుల డబుల్స్ టైటిల్ ను కైవసం చేసుకున్నారు. నిన్న జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భారత జోడీ చైనాకు చెందిన హె జి టింగ్, రెన్ జియాంగ్ యు లను 11-21, 21-13, 21-17 తేడాతో ఓడించి, చైనా మాస్టర్స్ లో భారత్ కు మొట్టమొదటి టైటిల్‌ను అందించింది. టైటిల్ విజయంతో ఈ సీజన్‌లో ఈ జోడీ రెండవ టైటిల్‌ను కైవసం చేసుకుంది. అంతకుముందు సింగపూర్ ఓపెన్ సూపర్ 750లో గెలిచి, థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500లో రన్నరప్ గా నిలిచిన సాత్విక్, చిరాగ్ లు, సెమీఫైనల్స్‌లో మలేషియాకు చెందిన నూర్ మొహమ్మద్ అజ్రిన్ అయూబ్, టాన్ వీ కియాంగ్ లను 21-15, 18-21, 21-11 తేడాతో ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించారు.

**NSD**

-----------------------

**FOOTBALL - AFC U20 ASIAN CUP**

నిన్న తాష్కెంట్‌లో జరిగిన ఫుట్‌బాల్ చివరి క్వాలిఫైయింగ్ మ్యాచ్ లో భారత్- బంగ్లాదేశ్ పై 3-0 తేడాతో విజయం సాధించింది. గత 20 ఏళ్లలో భారత్  తొలిసారిగా AFC అండర్-20 ఆసియా కప్ ప్రధాన టోర్నమెంట్ కు అర్హత సాధించింది. క్వాలిఫైయర్స్ లో భారత్‌కు ఇది రెండో విజయం. ఈ విజయంతో  జట్టు మూడు మ్యాచ్ ల నుంచి ఆరు పాయింట్లను సాధించింది.

**NSD**

**----------------------**

**EVE IMD WEATHER**

రాబోయే రెండు రోజులలో బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, కోస్తా ఆంధ్రప్రదేశ్, కేరళం, మాహేలలో రేపటి వరకు వేడి, తేమతో కూడిన వాతావరణం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**----------------------**

**SHUKLA MP-I**

**07.09.2026**

**PM - SWAMINARAYAN PARIS**

Prime Minister Narendra Modi has said that over the past several years, the relationship between India and France has reached new heights. He said, together with President Macron, both countries are building a Special Global Strategic Partnership. Speaking during inauguration of Swaminarayan Hindu Mandir in Paris through video conferencing, Mr Modi said, From technology, AI and defence to space and climate action, both nations are moving forward together with new momentum and renewed

energy. He said, both sides also celebrating this year as the India-France Year of Innovation. The Prime Minister said, the India-France Strategic Partnership is special because it rests upon the strong foundation of the longstanding cultural and political connections. He said, history bears witness to the sacrifices of Indian soldiers in France, a history that continues to live in the collective memory and hearts. Mr Modi said, those interested in languages also know the important role French scholars have played in promoting and popularising Sanskrit. He said, the writings of Romain Rolland on Ramakrishna Paramahansa and Swami Vivekananda brought both societies even closer together. The Prime Minister said, from Paris to the Sri Aurobindo Ashram in Puducherry, The Mother's spiritual journey inspired countless Indian and French seekers. He said, decades ago, Srila Prabhupada Swami also came to France and through ISKCON, he opened a new chapter in the spiritual relationship between India and France. Mr Modi said, today, yoga has also become an important medium of people-to-people connection between India and France. He said, the images from International Yoga Day in front of the Eiffel Tower are a wonderful example of the popularity of yoga in France. He added that now, through the magnificent BAPS Swaminarayan temple, a new chapter is being added to the India-France deep cultural relationship. The Prime Minister said, these days, there is much discussion about the possibilities of India-France joint ventures. He said, the Swaminarayan Temple has added a new dimension to this possibility as well. He added that this temple is Made in India and Built in France. Mr Modi said, a significant portion of the stone used in the temple was carved in India. He said, India's ancient craftsmanship and talent have now come together with modern engineering in France. The Prime Minister hoped that this temple will stand for centuries as a symbol of cooperation and the immense possibilities that exist between India and France. He said, Swaminarayan temples have always been centres not only of devotion but also of service. Mr Modi expressed confidence that the cultural and spiritual messages that emanate from the temple will benefit people across Europe. He said, the temple will not only enrich the diversity of France, but will also bring renewed energy to the cultural relationship between India and France.

**CB/ANUPAM MISHRA/MAIL/0405**

**SHUKLA** **MP-II**

**07.09.2026**

**BADMINTON - CHINA MASTERS**

In Badminton, Indian pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty clinched the men's doubles title at the China Masters in Shenzhen. The Indian duo defeated China's He Ji Ting and Ren Xiang Yu 11-21, 21-13, 21-17 in the summit clash yesterday to secured India's first-ever title at the China Masters. The victory marks the duo's second title of the season. They had earlier won the Singapore Open Super 750 and finished runners-up at the Thailand Open Super 500. Satwik and Chirag booked their place in the final after defeating Malaysia's Nur Mohd Azriyn Ayub and Tan Wee Kiong 21-15, 18-21, 21-11 in the semifinals.

**VISHAL/CB/0431**

**SHUKLA MP-I 07.09.2026**

**REV. DELHI BUILDING COLLAPSE**

Delhi Chief Minister Rekha Gupta has ordered a magisterial inquiry into the building collapse incident in Satya Niketan area of New Delhi, and directed registration of an FIR against the building owner. The Chief Minister's Office said the decision was taken following an on-site review and a preliminary assessment of the incident. The CMO said those found responsible for the grave incident will be held fully accountable and dealt with under the strictest provisions of law.

Death toll in the incident has risen to six following the recovery of one more body late last night. Search and rescue operations continued at the site as teams work to clear the debris and look for any trapped person. Teams from the NDRF, Fire Service, Delhi Police, and other agencies are working at the site to clear the debris.

**Union Home Minister Amit Shah spoke to Delhi Chief Minister, Delhi Police Commissioner and Director General of NDRF and assessed the situation on the ground. Mr Shah said, the injured are being provided with all necessary medical assistance.**

**The building was being used as a paying guest accommodation. A senior police officer said repair work was underway in the basement when the structure collapsed at around 1.30 pm yesterday.**

Delhi Mayor Pravesh Wahi has said that all illegal constructions having more than four floors will be sealed with immediate effect. He said

strict action will also be taken against officials found responsible, including their immediate dismissal.

Sri Venkateswara College of the University of Delhi will remain closed today in the wake of the tragic building collapse. The college has said that, as a temporary measure, it is accommodating students in its classrooms following the closure of several paying guest accommodations and the sense of insecurity among students residing in the Satyaniketan area.

Aryabhatta College has also suspended teaching today, in view of the building collapse. The college has been converted to a temporary shelter for students affected by the incident. However, teaching and non-teaching staff will remain available at the college to extend necessary assistance, cooperation and support to students during this difficult time.

**ANI/CB/0550**

**VP-GOLDEN JUBILEE**

Vice President C. P. Radhakrishnan has stressed that educational institutions must go beyond preparing students for careers and focus on creating responsible citizens for democracy and society. Addressing the Golden Jubilee celebrations of Geetanagar College in Guwahati today, he said quality education, research, and character building are essential for the nation's progress. The Vice President highlighted the growing achievements of women in higher education, describing it as a welcome transformation and a reflection of Nari Shakti. He noted that providing women with the right education and opportunities enables them to stand on their own feet, which constitutes true empowerment.

**SANT : MEENU EP-I 06.09.2026**

**HARYANA-VULTURES AWARENESS DAY**

Union Environment Minister Bhupender Yadav today inaugurated a national workshop in Panchkula to mark International Vulture Awareness Day.

In his address, Shri Bhupender Yadav said that under the leadership of Prime Minister Narendra Modi, the government's approach to environmental conservation is based on a holistic, ecosystem-oriented model rather than being limited to any specific species. He noted that India is actively working towards the conservation of various vulture species. He

called for the creation of safe zones for vultures and the development of technical capabilities to aid in the conservation of these species in the wild.

**<>Ashwini Kumar Sharma, Chandigarh,MAIL,1828HRS.**

**SANT EP-I 06.09.2026**

**EVE IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Bihar, East Madhya Pradesh, East Uttar Pradesh, Uttarakhand, West Bengal and North Eastern parts of the country during the next two days. IMD said that thunderstorms accompanied with lightning and gusty winds are likely to prevail over Andhra Pradesh, Andaman and Nicobar Islands, Bihar, Jharkhand, Karnataka, Odisha, Sub Himalayan West Bengal and Sikkim tomorrow. Meanwhile, Coastal Andhra Pradesh, Kerala and Mahe are expected to experience hot and humid weather till 8th of this month.

**<><>SAUMYA/2001 HRS**

**SHUKLA MP-II 07.09.2026**

**IRAN - HORMUZ**

Iran's top security official has announced that a new restricted zone will be declared outside the Strait of Hormuz in the coming days, and that any vessel entering the area without coordination with them will be placed on an Iranian sanctions list. Major General Mohsen Rezaei, secretary of the Supreme National Security Council (SNSC) said that the zone will begin from the US Navy's blockade line and extend into parts of the Persian Gulf. Ships that move toward the strait from either side and enter this area will face sanctions, the Iranian State Media reported. Rezaei said that traffic through the Strait of Hormuz has dropped sharply since Iran closed the waterway and that only seven to eight ships carrying essential goods for Iran are now transiting, compared with more than 100 ships before. Rezaei also claimed US vessels attempting to pass through the strait have been struck. He said Iran has refrained from sinking them because of the environmental risks posed by their oil cargo.

**Manish Shiva/Dubai/MAIL/0408**

**SHUKLA MP-I 07.09.2026**

**ISRO CLARIFICATION**

Indian Space Research Organisation (ISRO) has issued a clarification on reports circulating in the media regarding the speculations and misinformation that there is an attempt to privatise ISRO or reduce its role. In a social media post, ISRO said that it will neither be privatised nor will its importance be diminished. It added that participation of the private sector in space is aimed at enabling ISRO to focus even more strongly on the next generation of India's space programme, while industry scales up mature technologies and capabilities.

ISRO said the space-sector reforms aim to create a larger, stronger and globally competitive Indian space ecosystem. It said the reforms should therefore be seen as ecosystem expansion and capability multiplication, rather than privatisation.

Noting the growth in India's industrial and technological capabilities, ISRO said that mature and scalable activities can increasingly be undertaken by Indian industry. This would enable large-scale production, commercialisation, innovation and access to global markets, while allowing ISRO's scientific and technical manpower to concentrate on advanced research, next-generation technologies and complex national missions.

ISRO said this approach will allow it to devote more resources and scientific manpower to the next generation of technologies and missions, while the wider ecosystem provides the investment, manufacturing capacity and scale required by an expanding national space programme.

**CB/SAUMYA/AKSHIT/0412**

**SHUKLA MP-II**
**07.09.2026**

**FOOTBALL-AFC U20 ASIAN CUP**

In football, India qualified for the AFC U20 Asian Cup main tournament for the first time in 20 years, after a 3-nil win over Bangladesh in their final qualifying match in Tashkent yesterday.

In their final Group B qualifier, Danny Meitei Laishram opened the scoring in the 25th minute, before Vishal Yadav doubled India's lead with

an acrobatic finish on the hour mark. Substitute Md Arbash made it 3-nil in the 79th minute.

The victory, India's second in the qualifiers, took them to six points from three matches. India then waited for the result of the Syria-Uzbekistan match.

Uzbekistan's 3-nil win over Syria confirmed India's qualification as one of the seven best runners-up across the eight groups. India last featured in the AFC U20 Asian Cup in 2006. Uzbekistan topped Group B with nine points, while Syria finished third with three points. Bangladesh, who lost all three matches, were relegated to the Development Phase.

The AFC U20 Asian Cup will be held in China from 24th March to 10th April, next year.

**VISHAL/CB/0425**